# 174. (354)

## “యేసు–నేనే మార్గమును, సత్యమును, జీవమును” యోహాను 14:6

పల్లవి:క్రీస్తు చెంతకు రమ్ము ప్రియుడా యేసు చెంతకు రమ్ము ప్రియుడా
జీవజలమును త్రాగి నీ దాహము తీర్చుకొనన్

1. ఆయనే జీవజలము – నిత్యమైన తృప్తినిచ్చును నీవు ఆ జలము త్రాగిన – ఇంకెన్నడు దప్పిగొనవు
యుగయుగముల వరకు ॥క్రీస్తు॥

2. ఆయనే జీవాహారము – నిత్యమైన తృప్తినిచ్చును జీవాహారము భుజించిన – ఆకలిగొనవెప్పుడు
యుగయుగముల వరకు ॥క్రీస్తు॥

3. ఆయనే జీవమార్గము – స్వర్గరాజ్యమును చేరను ఆయన నంగీకరించిన – తండ్రి యొద్దకు చేరెదవు
యుగములు రాజ్యమేలను ॥క్రీస్తు॥

4. ఆయనే ఏకైక ద్వారం స్వర్గరాజ్యము చేరను నీవందు ప్రవేశించిన – చేరుదువు నిశ్చయముగా
నిత్య సుఖములొందెదవు ॥క్రీస్తు॥

5. ఆయనే నిత్య సత్యము–సర్వలోకమును రక్షింప ఆయనను స్వీకరించిన–నిత్య శిక్ష నుండి తప్పించున్
సదా ఆయనతో నుందువు ॥క్రీస్తు॥